REGD. NO. A. 40 విడి ప్రతి 0-20 న. పై శుక్రవారం 28-10-60

# జమీన్ రైతు

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 32 * సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి * సంచిక 43

## మాటతప్పిన ముఖ్యమంత్రి

అడదాన్ని జూచినా, అర్థాన్ని జూచినా బ్రహ్మకుగూడా రిమ్మతెగులు పుడుతుందన్నాడు యోగివేమన. ఈ కాలంలో అధికారంగూడా అందులో చేరుతుంది. రాష్ట్రకాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికలో తన అభ్యర్థి ఓడిపోతే అది తనమీద అవిశ్వాసమేనని ప్రకటించారు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సంపూర్ణానంద్. ఎన్నికలో వారి అభ్యర్థి ఓడిపోనేపోయారు. ముందుచెప్పిన మాటప్రకారం శ్రీ సంపూర్ణానంద్ రాజీనామా యివ్వగలనని ప్రకటించారు. మొండిఘటం కాబట్టి సంపూర్ణానంద్ నిర్ణయానికి తిరుగుండదనే వ్యాఖ్యానాలొచ్చాయి. కాని యిప్పుడు వస్తున్న వార్తలనుచూస్తే, శ్రీ సంపూర్ణానంద్ పరోక్షంగా ముఖ్యమంత్రిగా కొనసాగుటకే ప్రయత్నిస్తున్నారా అనిపిస్తున్నది. ఉత్తరప్రదేశ్ ఉభయ శాసనసభలలోని 375 మంది కాంగ్రెస్ సభ్యులకుగా 248 మంది శ్రీ సంపూర్ణానంద్ పట్ల విశ్వాసాన్ని ప్రకటిస్తూ తీర్మానించారు. అంటే రాజీనామా ప్రసక్తి విరమించుకొనుటకు శ్రీ సంపూర్ణానంద్‌కు గౌరవప్రదమైన మార్గం ఏర్పరచడమన్న మాట!

# శ్రీ ఏ.సి.సుబ్బారెడ్డిగారి మంత్రిత్వం

## ఢిల్లీలో శ్రీ గోపాలరెడ్డిగారికృషి విఫలత?

### రాయపూర్‌కాంగ్రెస్‌లో తిరుగా సంప్రతింపులు కొనసాగుతాయా?

శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారిని తిరుగా మంత్రివర్గంలోకి తీసుకొనుటకు ఢిల్లీలో శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు జేసినకృషి; శ్రీ సంజీవయ్య – శ్రీ సంజీవరెడ్డిగారల పరస్పర అనంగీకారమైన షరతులవల్ల విఫలమైనట్లు తెలుస్తున్నది.

శ్రీ సుబ్బారెడ్డిగారు రాయపూర్‌లో జరుగుతున్న అఖిలభారత కాంగ్రెస్ సమావేశానికి అలవాటులేకుండా పోవడాన్నిబట్టి, అక్కడ తిరుగా ఆంధ్ర రాజకీయాలు చర్చకువచ్చి, యింకా వివాదంగా వున్న సమస్యలుగూడా సామరస్యంగా పరిష్కరింపబడే అవకాశమున్నదని రాజకీయజ్ఞులు వూహిస్తున్నారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య, సత్యనారాయణరాజు – యూనిటీఫ్రంటు నాయకులు ఢిల్లీలోవున్నప్పుడు, కేంద్రమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి, ముఖ్యమంత్రిని – శ్రీ రాజును కలుసుకొని, శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిని మంత్రివర్గంలోకి తీసుకోవలసిందిగా కోరారని, శ్రీ నరోత్తమరెడ్డిని ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా కొనసాగించేట్లయితే శ్రీ సుబ్బారెడ్డిగారిని మంత్రిగా తీసుకొనుటకు వారు తమసమ్మతిని తెలియజేశారని; యీ విషయాన్ని శ్రీ గోపాలరెడ్డిగారు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డిగారిదృష్టికి తీసుకపోగా, నరోత్తమరెడ్డిగారిని ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా వుంచుటకు వారు అంగీకరించకుండా, నరోత్తమరెడ్డిగారు రాజీనామాయిచ్చిన అనంతరం, ఆ స్థానంలో ఎన్నికయ్యే అభ్యర్థివిషయంలో యిరువర్గాలు కలసి సంప్రతించుకొని పరస్పర అంగీకారం మీద నిర్ణయించుకొనుటకు తనకాక్షేపణ లేదని ఎదురుప్రతిపాదనచేస్తూ, దీనికి సంజీవయ్య – సత్యనారాయణరాజుగారలు సమ్మతిస్తారేమో కనుగొనవలసిందిగా శ్రీ సంజీవరెడ్డి గోపాలరెడ్డిగారిని కోరారని, శ్రీ గోపాలరెడ్డిగారు అంతటితో ఆకృషి విరమించుకున్నారని, శ్రీ సుబ్బారెడ్డి సన్నిహిత వర్గాలద్వారా తెలుస్తున్నది.

శ్రీ సుబ్బారెడ్డిగారు ఢిల్లీకి పోయింది రాష్ట్రకాంగ్రెస్ అధ్యక్షపదవిని కోరుటకు గాదని; ఢిల్లీలో జరిగిన రాజీ ఒడంబడిక స్వరూపాన్ని సూర్వ కాంగ్రెస్ అధ్యక్షునితో చర్చించుటకు పోయారని; ఢిల్లీలో శ్రీ సుబ్బారెడ్డిగారు శ్రీ సంజీవరెడ్డి శ్రీ గోపాలరెడ్డిగారలను కలుసుకున్నారని తెలుస్తున్నది.



ఢిల్లీలో మంత్రివర్గీయులు – యూనిటీఫ్రంటుమధ్య జరిగిన రాజీ శ్రీ కల్లంరాజాగారిని ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఎన్నుకోవడంవరకేనని; కార్యవర్గ నిర్మాణంగాని, కల్లంరాజాగారి స్థానంలో ఖాళీఅయ్యే ఎన్నికసంఘ సభ్యత్వంగాని, బహుసంఖ్యా

—కొరవ 12.వ పేజీలో

## హైదరాబాదు లేఖ

### ఇప్పటిపరిస్థితి ప్రతిష్టంభనే!

"ప్రదేశ కాంగ్రెసు అధ్యక్షపదవికి కల్లంరాజాగారి సమ్మతి", "నరోత్తమరెడ్డిగారి రాజీనామా నిరాకరణ", "నవంబరు రెండవ వారంలో ప్రదేశ కాంగ్రెసు సమావేశం" – ఇటీవల విజయవాడనుంచి వెలువడుతున్న ఒక ప్రముఖదినపత్రిక శీర్షికల ధోరణిలో వుంటున్నాయి. మరికొన్ని పత్రికలుగూడా యీ ధోరణిలోనే వ్రాస్తున్నాయి. కాని వీటికి ఆధారమేమిటో తెలియదు.

రాజధానిలో మంత్రులు ఎవరూ మాట్లాడడంలేదు. ముఖ్యమంత్రిగారు అసలు విశేషాలను చూడడమేలేదు. మామీరా చెప్పడానికి ఏమీలేదే అంటున్నారు. సంజీవరెడ్డిగారిహయాంలో ప్రారంభమైన వారంవారం విలేఖర్ల సమావేశపద్ధతికి సంజీవయ్యగారు దాదాపు స్వస్తిచెప్పారు. వారు ముఖ్యమంత్రిపదవి నలంకరించిన అనంతరం రెండు మూడుసార్లుమాత్రమే ఇలాంటి గోష్ఠులు జరిగాయి. సుబ్బారెడ్డిగారి నిష్క్రమణ అనంతరం నుండి యివిజరగడమే లేదంటేనిజమే చెప్పినట్లు అవుతుంది. బ్రహ్మానందరెడ్డి, అల్లూరి ప్రభృతులనొక్కరు అధిష్టానవర్గం వారు తాళం గట్టిగా వేశారు. ఖేబర్ ఖాయి యిక్కడికివచ్చినప్పుడు యీ నాయకులందరితో చాలాసేపు సంభాషించారేకాని ఒక్కమాటకూడా విలేఖరులకు చెప్పలేదు. ఎంత వెంటబడినా, "చెప్పడానికి ఏమీలేదు" అనేమాటలతో వెళ్లిపోయారు. చివరికి మాకువిసుగుపుట్టి వెంబడించడం మానేశాం. ఈపద్ధతి అయనప్పుడే

—కొరవ 12.వ పేజీలో

తృతీయ వార్షికోత్సవ సందర్భమున

(నవంబరు 1)



హొటల్ గోకుల బృందావనం

కాఫీ - భోజన - వసతిగృహము

బృందావనం :: నెల్లూరు.

తమ అభిమానులకు పోషకులకు హృదయపూర్వక వందనము లర్పించుచున్నారు.

[illegible]




# కాంగోద్వారా నగ్నంగా బట్ట బయలైనప్రపంచరాజకీయాలు

కాంగోలో ఇదవు లుముంబా కాంగో సైనికులపై విశ్వాసంగోల్పోయి, ఐక్యరాజ్య సమితి శరణుజొచ్చినా. సమితి లుముంబాను కాపాడగలదుగాని, దేశంలో అతడికి బలాన్ని సమకూర్చలేదు. కాంగో పార్లమెంటును సమితి సమావేశపరచినా అందులో నానాగోత్రీయ్యః వచ్చికూర్చుంటారు. అట్టి సమావేశం లుముంబాను బలపరుస్తుందని చెప్పలేము. అంతేగాక మరెవర్ని ఆ సమావేశం బలపరచినా, అత్యధిక సంఖ్యతో ఆ క్రియ జరుగుతుందనే నమ్మకంలేదు. పార్లమెంటు యుద్ధరంగమవుతుంది.

కాంగోలో అల్లరిఆగడానికి ఒకే మార్గం వున్నది. బెల్జియం ప్రభావాన్ని నిశ్శేషంచేసి, సమితిఆధ్వర్యాన ఎన్నికలు జరిగించి, వాటి ద్వారావచ్చిన పార్లమెంటుద్వారా కథ నడిపించడం వుత్తమం. ఇంతకంటె వుత్తమం కొంతకాలంపాటు కాంగోను సమితిఅధికార్లకు సంపూర్ణ విశ్వాసంతో అప్పగించడం. అన్నిటికంటె వుత్తమం రష్యా – యొవటి రాజ్యాల ప్రతినిధులుకలిసి, ఒక పథకం తయారుచేసి, ఇతరులచేత దానిని ఆమోదింపచేసి, దానినమసరించి సమితిఅధికార్లు నడుచుకోవలెనని ఆదేశించి వదిలివేయడం.

నేటి ప్రపంచరాజకీయాల నగ్నస్వరూపం కాంగో ద్వారా బట్టబయలైనది. కాంగో అద్దంవలె పనిచేసింది. మళ్లీమాట్లాడితే భూతఅద్దంవలె పనిచేసింది. ఎవరెవరి కడుపుల్లో ఏముంటుందో అంతా తెలిసిపోయింది.

సూక్ష్మంగా స్వరాజ్యం ప్రసాదించబడిన ఒక చిన్న ఆఫ్రికాసీమకు (మనదేశంలోని ఒక జిల్లాఅంతకూడావుండదు) మార్గదర్శనం చేయలేక ప్రపంచంలో పేరుమోసిన పెద్దలు తన్నుకు చస్తున్నారు. ఇదీ వీరి 'పెద్దరికం', రాజకీయచతురత, లోకోద్ధారకచర్య!

◆ ◆ ◆

ఇండియా వుదాహరణం తీసుకోండి. శీతలయుద్ధంలో మనకు భాగంలేదుగదా! మనల్నిగూర్చి ప్రకంపచేయునిలోకా వారికైనా వీరికైనా లేదుగదా! మరి, నిజంగా ప్రపంచ శాంతి వారికిష్టమైతే, వుభయులుకలిసి మన కెందుకు సాయంచేయరు? వృద్ధికివచ్చేదేశాలకు సాయానికి వీరు కంకణబద్ధులుగదా, వృద్ధికివచ్చే మనదేశానికి వీరెందుకు సత్వరంగా సాయపడరు?

వృద్ధికివచ్చే దేశాలకు ఉభయపక్షాలు సాయపడితేనే వారి సహజీవనంలో సార్థక్యమున్నది. లేకపోతే అది [illegible] అవుతున్నది.

◆ ◆ ◆

ఐక్యరాజ్య సమితిలో మొనగా తీర్మానం ఏకగ్రీవంగా నెగ్గింది. అట్లే, రంగుభేదాలు పనికిరావనే తీర్మానం నెగ్గింది; ఇంతకు పూర్వం కృశ్చోవ్ ద్వారా వచ్చిన తీర్మానం. కాలనీలు పోవాలనే తీర్మానం – ఇట్లే నెగ్గింది. నిరాయుధీకరణ కావలెననే తీర్మానం ఎవరైనా తెస్తే అదీ నెగ్గుతుంది. దీని తాత్పర్యం?

ధర్మసూత్రావళిని ప్రతిపాదించే తీర్మానాలన్నీ నిరాక్షేపణగా నెగ్గుతవి. ఫలానా విధంగా శాంతిరక్షణగానీ, నిరాయుధీకరణంగానీ, రంగుభేద నిర్మూలంగానీ, సామ్రాజ్యవాద నిర్మూలంగానీ, నిరంకుశత్వ నిర్మూలంగానీ జరగవలెనంటే పేచీవస్తుంది.

సరే కానీయండి, ఇంతవరకు మేలే.

◆ ◆ ◆

అమెరికావద్ద ఆటమిక్ సబ్‌మెరిన్లు వుంటే, వాటి[illegible], వాటికి విరుగుళ్లు రష్యావద్ద లేవనుకున్నారా? అని కృశ్చోవ్ గర్జించెను. 1961లో బెర్లిన్ సంగతి తేలిపోవలెననికూడా ఆయన ప్రకటించెను.

ఇదిట్లావుండగా, నిరాయుధీకరణగోష్టిలో తటస్థరాజ్యాలు కొన్ని చేరవలెనని కృశ్చోవ్ చేసిన ప్రతిపాదనపట్ల ఎదటివారి వైఖరి అనుకూలంగా వున్నదని వింటున్నాము. ఇది ఆశారేఖ.

◆ ◆ ◆

—కొంద 10-వ పేజీలో



ఐక్యరాజ్య సమితి 15వ వార్షికోత్సవం 24 తేదీ ప్రపంచమంతటా జరిగింది. 51 దేశాల ప్రతినిధులతో ప్రారంభమైన సమితిలులం 99 కి పెరిగిన యీ సమయంలో దాని వునికికే ప్రమాదం సంభవిస్తుందా అనే పరిస్థితిలో వున్నది. పెద్ద దేశాలెట్లుయినా, చిన్నదేశాలు ఐక్యరాజ్యసమితిని ఆశాజ్యోతిగా భావిస్తున్నవి కాబట్టి దాని ప్రాధాన్యత, ప్రాభవం తగ్గదనే అనుకొనవచ్చు. ఐక్యరాజ్యసమితి భవనాలు, సభ్యదేశాల పతాకాలు చిత్రంలో చూడవచ్చు.




## మంత్రిత్వము : రాష్ట్రకాంగ్రెస్ అధ్యక్షత

ఇటీవల రాష్ట్రకాంగ్రెస్ అధ్యక్షప్రస్తావనలో శ్రీ కళ్లంరాజుగారి అనారోగ్యాన్నిగూర్చి అనుదినం వార్తలొస్తున్నాయి. శ్రీ రాజుగారు మంత్రిత్వం స్వీకరించి పదిమాసాలైనా, ఇంతకాలంనుండి వారి ఆరోగ్య – అనారోగ్యప్రస్తావన పత్రికలలోలేదు. రాష్ట్ర కాంగ్రెస్ బాధ్యతలు స్వీకరించడమనే ప్రశ్న వచ్చేటప్పటికి, వారి అనారోగ్యానికికూడా ప్రాధాన్యత వచ్చింది.

శ్రీ కళ్లంరాజుగారు డాక్టర్లతో సలహా పడుతున్నారు. ఆరోగ్యమంత్రి శ్రీ పి. వి. జి. రాజుగారు, శ్రీ కళ్లంరాజుగారి ఆరోగ్యంపట్ల శ్రద్ధ వహించుటకు ప్రవీణులైన డాక్టర్లతో ఒక బృందాన్నికూడా నియమించారు. శ్రీ కళ్లంరాజుగారు ఆరోగ్యం అనుమతించనందున, రాయపూర్‌లో జరుగుతున్న అఖిలభారత కాంగ్రెస్ సమావేశాలకు పోవడంకూడా విరమించుకున్నారు.

*

రాష్ట్రకాంగ్రెస్ అధ్యక్షతను స్వీకరించుటకు ఆరోగ్యం అనుమతిస్తుందా అనుమతించదా అనేమీమాంస పత్రికలలో నిత్యం సాగుతుంటే, మంత్రిత్వానికి ఆరోగ్యం అవసరంలేదా అనే సందేహం సామాన్యునికి కలుగుతున్నది. అంతేగాదు ఈనాటి రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షత పరిపూర్ణఆరోగ్యంలో వున్నవ్యక్తే నిర్వహించదగినంత భారమైనదా అనేప్రశ్నకూడా వుదయిస్తున్నది. బాధ్యతలలో, కార్యభారంలో రాష్ట్రకాంగ్రెస్ అధ్యక్షతకంటే మంత్రిత్వం తేలికైనదా అనే

—కొంద 10-వ పేజీలో



# ఇతర జిల్లాలు

## గుంటూరు పొగాకు సదస్సు

## రైతులకు 50 కోట్లులాభం; ప్రభుత్వానికి 46 కోట్ల ఆదాయం; దేశానికి 16 కోట్ల విదేశీద్రవ్యాన్ని సమకూర్చుతున్న పొగాకు వ్యాపారాభివృద్ధి పరిశీలన

ఈ నెల 24 తేది గుంటూరులో పొగాకు పరిశ్రమ సదస్సును కేంద్ర వ్యవసాయశాఖా మంత్రి డాక్టర్ పంజాబ్‌రావ్ దేశ్‌ముఖ్ ప్రారంభోత్సవం చేస్తూ, విదేశీయుల అభిరుచుల కనుగుణంగా మేలిరకం పొగాకు పండించడానికి ఆధునాతన శాస్త్రీయపద్ధతులు అవలంబించకపోతే అమెరికా, రొడీషియా, న్యాసాలాండ్ వంటి దేశాలపోటీకి తట్టుకోవడం కష్టమని, కావున ఆంధ్రరైతులు యీ విషయమై శ్రద్ధతీసుకోవాలని హెచ్చరించారు. ఈ సదస్సుకు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయమంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి అధ్యక్షత వహించారు. పొగాకుసాగు, వ్యాపారసమస్యలను సమగ్రంగా పరిశీలించి, అప్పటికప్పుడు ఏర్పడే చిక్కులను పరిష్కరించుటకుతోడుగా, శాశ్వత నివారణచర్యలు తీసుకొనుటకుగాను అఖిలభారత స్థాయిలో ఒక సంఘాన్ని ఏర్పాటుచేయాలని శ్రీ రామచంద్రారెడ్డి సూచించారు. కేంద్ర ఆదాయవ్యయశాఖలమంత్రి డాక్టరు బెజవాడ గోపాలరెడ్డి, రక్షణశాఖ ఉపమంత్రి శ్రీ కొత్త రఘురామయ్య, ఈపరిశ్రమతో సంబంధమున్న ప్రముఖులు యీ సదస్సులో పాల్గొన్నారు.

ప్రపంచ పొగాకువ్యాపారంలో మనదేశానికి ప్రముఖస్థానముంది. పొగాకుఉత్పత్తిలో భారతదేశం, అమెరికా చైనాల తరువాత స్థానాన్ని ఆక్రమిస్తున్నది. మనదేశ ఆర్థిక వ్యవస్థలోకూడ పొగాకు అత్యంత ప్రధానమైనపాత్రను నిర్వహిస్తున్నది. 16 లక్షలమంది ఉత్పత్తిదారులకు, 9 లక్షలమంది శుద్ధి చేసేవారికీ, 5 లక్షలమంది వ్యాపారులకూ, కమిషను వర్తకులకూ పొగాకుపరిశ్రమ వృత్తిని కల్పిస్తూవుంది. 8,96,000 ఎకరాలభూమిలో 5890 లక్షల పౌనుల పొగాకు ఉత్పత్తి అవుతున్నది. దాదాపు 46 కోట్ల రూపాయల ఎక్సయిజాదాయంతోనూ, రు. 16 కోట్ల విదేశీ ద్రవ్యాన్ని మనప్రభుత్వానికి ఆర్జించిపెడుతున్నది. రైతులకు రు. 50 కోట్ల ఆదాయాన్ని యీ పరిశ్రమ సమకూర్చుతున్నది. భారతదేశంలో ఆంధ్రప్రాంతమూ, అందులోను గుంటూరుజిల్లా పొగాకు పరిశ్రమకు కేంద్రస్థానం. నెల్లూరుజిల్లాకు మైకా ఎట్లనో గుంటూరుజిల్లాకు పొగాకుకూడ అంతే. ఆ దృష్ట్యా గుంటూరులో జరిగిన సదస్సుకు విశేష ప్రాధాన్యతవుంది. ఇది అనధికారస్థాయిలో జరిగినప్పటికీ భారతదేశంలో యిలాంటి సదస్సు నిర్వహించబడడం యిదే ప్రథమం.

## చిత్తూరు మున్సిపల్ వ్యవహారాలపై హైకోర్టు "స్టే"

చిత్తూరు పురపాలకసంఘాన్ని ఎందుకు రద్దుచేయకూడదో సంజాయిషీ కోరుతూ, సెప్టెంబరు 28 తేదీన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జారీచేసిన ప్రభుత్వశాఖీదుమీద, శ్రీ విజయసింహారెడ్డి మరికొందరు కౌన్సిలర్లుకలసి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో రిట్ దాఖలు చేశారు. ఆ రిట్‌ను న్యాయమూర్తి శ్రీ బసిరెడ్డి ఆమోదించి, చిత్తూరు పురపాలకసంఘ వ్యవహారాలలో రాష్ట్రప్రభుత్వము తీసుకున్న చర్యలు అమలుజరగకుండా నిలుపుదలచేస్తూ ఉత్తర్వు జారీచేశారు.

అవిశ్వాసము ప్రకటించబడిన ప్రస్తుత ఛైర్మన్ శ్రీ యస్. పి. వీరరాఘవులు నాయుడును పదవినుండి తొలగించవలసినదిగాకూడ హైకోర్టును అర్జీదారులుకోరారు. రిట్ పిటీషనులో మునిసిపల్ ఛైర్మన్ శ్రీ వీరరాఘవులునాయుడు, శాసనసభ్యులు, ప్రదేశ్ కాంగ్రెసు ఉపాధ్యక్షులు శ్రీ యస్. పి. చంగల్వరాయనాయుడుగారి సోదరుని కుమారుడనీ, శ్రీ చంగల్వరాయనాయుడు తన రాజకీయ ప్రాబల్యంద్వారా సోదరుని కుమారుణ్ణి ఆ పదవిలో వుంచాలని చూస్తున్నారనీ, అంతేగాకుండా శ్రీ చంగల్వరాయనాయుడు పురపాలకసంఘానికి పన్నులక్రింద రు 2,044లు బాకీపడివున్నారని వగైరా ఆరోపణలు చేయబడినవి.

## తిరుపతి దేవస్థానం క్రొత్త పాలకసంఘం

తిరుమల తిరుపతి దేవస్థానానికి ప్రభుత్వం యీ క్రిందివారిని క్రొత్తధర్మకర్తలుగా నియమించింది. జె.వి. సోమయాజులు (మద్రాసు), ఎన్. వెంకటకృష్ణయ్యనాయుడు (చిత్తూరు), పి.ఆర్. కృష్ణయ్యచెట్టి (రిటైర్డు సబ్‌జడ్జి-హైదరాబాదు), పి.వి. చౌదరి (అనంతపురం), దామెర్ల రమాకాంతరావు (గుంటూరు), దాసరి పెదమాల్లు (ప. గోదావరి), వి.జి.ఎం.వి. నరసింగరావు (విశాఖ), పి. యన్. అప్పారావు (శ్రీకాకుళం), పి. బసిరెడ్డి (కడప), శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ (ఖమ్మం), సి. మాధవరెడ్డి (ఆదిలాబాద్).

వీరిలో నరసింగరావు, అప్పారావు గారలుతప్ప తక్కినవారంతా క్రొత్తవారు. ఎంతోకాలంగా సభ్యులుగావున్న నాదమునిరెడ్డిగారికికూడా యిందులో స్థానం లేదు. మంత్రుల ముఠాతత్వానికి వ్యక్తులేగాదు, వేల్పులుమాత్రం అతీతులా! వడ్డికాసులవాడు, ఆపదమ్రొక్కులవాడు కాబట్టి ఏడుకొండల వెంకన్న మంత్రులొచ్చి ఒకదణ్ణంపెట్టి, హుండీలో ఒక కాణీవేస్తే యిలాంటి పాక్షిక చర్యలను గూడాతన ఆశీర్వచనాలు అందజేస్తాడు కాబోలులెండి!

## నల్గొండ ఉప ఎన్నిక

లోక్‌సభ సదస్యుడు శ్రీ డి. రాజయ్య మృతికారణంగా నల్గొండ రిజర్వు నియోజకవర్గమునుండి లోకసభకు జరుగనున్న ఉప ఎన్నికలో శ్రీ వి. కాశీరామ్‌ను కాంగ్రెసు పార్టీ అభ్యర్థిగా నిర్ణయించినట్లు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసుఅధ్యక్షుడు శ్రీ నూకల నరోత్తమరెడ్డి ప్రకటించారు. ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికలసంఘంలో రెండు పరస్పర ప్రతికూలవర్గాలున్నప్పటికీ, కాశీరామ్ పేరును ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికలసంఘం ఏకగ్రీవంగా సిఫార్సుచేయడం, దానిని కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు ఆమోదించడం గమనార్హమైనవిషయం.

ఈ ఎన్నికలో కమ్యూనిస్టుపార్టీ పోటీచేయదని తెలుస్తున్నది. కాంగ్రెసుతరఫున శ్రీ కాశీరామ్, స్వతంత్రులుగా శ్రీ కుంకుం ఆదామ్యలు, శ్రీ మాతంగి పెద్దయ్య మొత్తం మూగ్గురు నామినేషన్లు చేశారు. పోలింగు నవంబరు 19, 20 తేదీలలో జరుగుతుంది.

—[illegible] 11.వ పేజీలో


# జనాభా లెక్కలు

## ఫిబ్రవరి 10 - మార్చి 5




మీ వీధిగుమ్మం గోడపై యిటువంటి సంఖ్య ఒకటి మీరు యీసరికే చూచివుంటారు, లేదా త్వరలోనే చూస్తారు.

రానున్న జనాభా లెక్కలలో మీరు యీ సంఖ్యతోనే గుర్తింపబడుతారు, లెక్కింపబడుతారు. కాబట్టి జనాభా లెక్కలలో యిదే మీ సంఖ్య అన్నమాట. యీ సంఖ్య చెరిగిపోకుండా, ఎలాంటిదలా వుండేలా తప్పకచూడండి. జనాభా లెక్కల సేకరణ కార్యక్రమానికి అన్నివిధాల యథోచితంగా సహాయంచేయండి.

మీరిచ్చే ఏ సమాచారమైనా అతిరహస్యంగా వుంచబడుతుంది, పూర్తి రక్షణ యివ్వబడుతుంది.

భారతప్రభుత్వ ప్రకటన.

DA 60/459

